కేటీఆర్ సమావేశానికి తరలిరండి

శామీర్‌పేట, ఏప్రిల్ 1: శామీర్‌పేట మండల పరిధిలోని ఆలియాబాద్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విచ్చేస్తున్నారని మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు సుదర్శన్ ఒక ప్రకటనలో తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఉదయం 10.30 గంటలకు ఆలియాబాద్ క్రాస్ రోడ్డులోని సీఎంఆర్ కన్వెన్షన్ హాల్‌లో నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ నాయకుల విస్తృత సమావేశం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేస్తుండగా, ఎమ్మెల్యే మల్లారెడ్డి, బీఆర్ఎస్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొంటున్నారని తెలిపారు. మండల బీఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ, అనుబంధ సంఘాల నాయకులు, సీనియర్ నాయకులు, ఉద్యమకారులు అధిక తరలివచ్చి, సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ

మేడ్చల్ కలెక్టరేట్, ఏప్రిల్ 1 : దుమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ 2లో నూతనంగా నిర్మించిన శ్రీ కనకదుర్గామాత ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ సోమవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో యజ్ఞం, ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. దుర్గామాత ఆభరణాలను ఊరేగింపుగా తీసుకువచ్చి, అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ్‌నగర్ కాలనీలో స్థానికులతో కలిసి పాదయాత్ర చేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

సమస్యల పరిష్కారమే ధ్యేయం

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాప్రా, ఏప్రిల్ 1: కాప్రాడివిజన్ శ్రీరామ్‌నగర్‌లో నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం శ్రీరామ్‌నగర్‌లో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఎదుర్కొంటున్న డ్రైనేజీ, రోడ్ల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు.. సంబంధిత అధికారులతో మాట్లాడి వాటిని త్వరగా పూర్తిచేస్తానని కాలనీవాసులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. తనను భారీ మెజార్టీతో గెలిపించిన ప్రజలకు అందుబాటులో ఉంటానని, వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నవీన్‌గౌడ్, సీనియర్ బీఆర్ఎస్ నాయకులు లక్ష్మీనారయణ, కాలనీ అధ్యక్షులు పెంటారెడ్డి, జగ్గారెడ్డి, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

కాప్రా సర్కిల్‌లో రూ.58.61 కోట్ల ఆస్తిపన్ను వసూలు

కాప్రా, ఏప్రిల్ 1: కాప్రాసర్కిల్‌లో 2023–2024 ఏడాదికి సంబంధించి రూ.58.60కోట్ల ఆస్తిపన్ను వసూలైంది. ఈ ఏడాది ఆస్తిపన్ను వసూలు లక్ష్యం 55,863ఆస్తుల నుంచి రూ.65.63 కోట్లు చేయాల్సి ఉండగా, మొత్తం 57004 ఆస్తుల నుంచి రూ.58.61 కోట్ల ఆస్తిపన్ను వసూలైనట్లు సర్కిల్ రెవెన్యూ వర్గాలు తెలిపాయి. గత ఏడాది రూ.52.61 కోట్ల ఆస్తిపన్ను వసూలుగా ఈ ఏడాది దాన్ని అధిగమించి రూ.58.60కోట్ల పన్ను వసూలు కావడం విశేషం.

ఉప్పల్ సర్కిల్‌లో..

ఉప్పల్, ఏప్రిల్ 1: ఉప్పల్ సర్కిల్ పరిధిలో ఆస్తిపన్ను వసూళ్లు రూ.36.91 కోట్లు వసూలు చేసినట్లు ఉప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు తెలిపారు. గత సంవత్సరం 34.46 కోట్లు రాగా, ప్రస్తుతం అదనంగా రూ.2.45 కోట్లు వచ్చాయని చెప్పారు. ఆస్తి పన్ను చెల్లించాలని , చెల్లించనివారికి జరిమానాలు తప్పవని ఆయన హెచ్చరించారు.

పన్ను రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

పోచారం కమిషనర్ వేమన రెడ్డి

ఘట్‌కేసర్,ఏప్రిల్1: ఇంటి పన్నుల చెల్లింపులో ప్రభుత్వం కల్పించిన రాయితీని వినియోగదారులు ఉపయోగించుకోవాలని పోచారం కమిషనర్ వేమన రెడ్డి కోరారు. 2023–24సంవత్సరానికి పోచారం మున్సిపాలిటీలో వసూలైన పన్నుల వివరాలను కమిషనర్ వివరించారు. మున్సిపాలిటీలో రూ.8కోట్ల,8లక్షల,60వేలు వసూలు కావాల్సి ఉండగా,మార్చి31 వరకు రూ.5కోట్ల, 98లక్షల,40వేలు వసూలు చేసినట్లు కమిషనర్ వివరించారు. మిగతా రూ.2కోట్ల,10లక్షల,20వేలను వసూలు చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటి వరకు పన్నులు చెల్లించని వినియోగదారులు 5శాతం రాయితీని ఉపయోగించుకొని పన్నులు చెల్లించాలని కోరారు. పన్నులు చెల్లించిన వినియోగదారులకు కమిషనర్ కృతజ్ఞతలు తెలిపారు.

రచయిత కపర్దీశ్వర్‌కు ఎక్సలెన్సీ అవార్డు

రచయిత కపర్దీశ్వర్‌కు ఎక్సలెన్సీ అవార్డును ప్రదానం చేస్తున్న రాపర్తి సురేశ్

రామంతాపూర్, ఏప్రిల్ 1 : రామంతాపూర్ బాలభారతి స్కూల్ కరస్పాండెంట్ ఎన్. కపర్దీశ్వర్‌కు స్ఫూర్తి ఎక్సలెన్సీ అవార్డును ఇచ్చి స్ఫూర్తి మహిళాడిగ్రీ కళాశాల వాగ్దేవి డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు ఆయనను జ్ఞాపికను ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాలల ప్రతినిధుల చైర్మన్ రాపర్తి సురేశ్‌గౌడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కళాకారులకు, సామాజిక స్ఫూర్తి ఎక్సలెన్సీ అవార్డు ఇస్తున్నామన్నారు. ప్రముఖ కవి, సామాజిక వేత్త,రచయిత విశ్రాంత ఉద్యోగిగా పనిచేసిన కపర్దీశ్వర్‌కు ఈ అవార్డు ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్ర తినిధులు నాగమణి, నాగలక్ష్మి, సుశీల, పద్మజ, మాధవి, సుచిత్ర,సరస్వతి, సరిత,ఎన్. సరిత, శ్యామలమ్మ, బేబి, సుశీల, తదితరులు పాల్గొన్నారు.

బీసీలపై వ్యతిరేక వైఖరి మార్చుకోవాలి : ఎంపీ ఆర్.కృష్ణయ్య

కాచిగూడ, ఏప్రిల్ 1: మోదీ ప్రభుత్వం బీసీలపై వ్యతిరేక వైఖరి మార్చుకోవాలని రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య అన్నారు. కేంద్ర ప్రభుత్వం జనాభా దమాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని, అందుకు పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ చేయాలన్నారు. జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ ఆధ్వర్యంలో సోమవారం కాచిగూడలోని అభినందన్ హో టల్‌లో బీసీ నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆర్.కృష్ణయ్య హాజరై మాట్లాడుతూ.. 2021లో జనాభా లెక్కల్లో బీసీ కులాల వారిగా లెక్కలు సేకరించాలని సూచించారు.

కీసరగుట్టలోని గర్భాలయంలో స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహిస్తున్న భక్తులు

స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం

కీసర, ఏప్రిల్ 1: కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామికి సోమవారం గర్భాలయంలో వేదపండితులు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాన్ని నిర్వహించారు. స్వామివారికి భక్తులు పంచామృతంతో ప్రత్యేక అభిషేకాలను నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయం తరపున ఏర్పాట్లు చేసినట్లు ఆలయ చైర్మన్‌తెలిపారు.

బీజేపీలో చేరిన వీరశైవ లింగాయత్ సంఘం

నేరేడ్‌మెట్, ఏప్రిల్ 1: మల్కాజిగిరి నియోజకవర్గంలోని వీరశైవ లింగాయత్ ఫెడరేషన్ రాష్ట్ర యువజన అధ్యక్షులు ఆలూరె ఈశ్వర్ ప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. చేరినవారిలో ఆనంద్‌గౌడ్, మల్లికార్జున, భశెట్టి నరేందర్, వీరేష్ మల్‌శెట్టి, విజయ్‌కుమార్, ఉమేష్, రాములు, సంగమేష్, సంతోష్ ,విజయ్, మల్లినాథ్, ప్రభు, వీరన్న, విఠల్‌రావు, శివశంకర్ శ్రీకాంత్ మాటూరి, కాశినాథ్, సతీష్ బీరదర్, మారుతీ, రమేష్, గణేష్ , శేఖర్, సంజు, ఉమేష్, సంతోష్‌కుమార్, సూర్యకాంత్, సాయి, చింటూ, రాజుకోటే, ఉపేందర్, విజయ్, లోకేష్, పాటిల్, ధనరాజ్, సతీష్, సంగమేష్, అశోక్, జ్ఞానేశ్వర్, విజయ్, రమేష్, కుమార్, సంజయ్, రవి, మహేష్, సురేందర్ తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

మేడ్చల్, ఏప్రిల్ 1 : రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రాజబొల్లారం పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం...ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత గుర్తు తెలియని వ్యక్తి(60) పూడూరు నుంచి రాజబొల్లారం వైపు నడుచుకుంటూ వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం వెనుక నుంచి ఢీ కొట్టింది. ఈ ఘటనలో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల సమాచారం ఘటనాస్థలికి వెళ్లిన పోలీసులు మృతి చెందినట్టు గుర్తించారు. అతడి గుర్తింపునకు సంబంధించి ఎలాంటి ఆధారం లభించలేదు. మృతుడిని భిక్షాటన చేసే వ్యక్తిగా అనుమానిస్తున్నారు. మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

ఆటిజాన్ని ప్రారంభంలోనే పసిగట్టాలి :ఐఐపీహెచ్ డైరెక్టర్ డాక్టర్ మధుబాల

వ్యవసాయ యూనివర్సిటీ, ఏప్రిల్ 1: మందబుద్ధి గల చిన్నారులను తొలి దశలోనే గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకుంటే పెద్ద ప్రమాదమేమీ కాదని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్(ఐఐపీహెచ్) డైరెక్టర్ డాక్టర్ మధుబాల రెంటాల అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ ఐఐపీహెచ్ సమావేశపు మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మానసిక ఎదుగుదల లోపం కారణంగా చాలామంది పిల్లలు అనేక వ్యాధులబారిన పడుతున్నారు. మంగళవారం ప్రపంచ మంద బుద్ధి(ఆటిజం) నివారణ దినం సందర్భంగా వయస్సుకు తగ్గట్టు పిల్లల్లో రావాల్సిన మానసిక ఎదుగుదల ఉండాలని అన్నారు. ఆటిజాన్ని ప్రారంభంలోనే గుర్తించాలని, నిర్లక్ష్యం చేస్తే జీవితాంతం నాడీ సంబంధిత రుగ్మతగా(న్యూరోలాజికల్ డిజార్డర్)తో బాధపడాల్సి ఉంటుందని చెప్పారు. ఈ వ్యాధి అరుదైనదని 100 పిల్లల్లో ఒకరికి ఉంటుందని వివరించారు. నివారించడంలోనే అనేక సవాళ్లను ఎదుర్కొవాల్సి ఉంటుంది. మూడేండ్లు నిండకముందే లక్షణాలు కనిపిస్తాయన్నారు. లింగ భేదంతో సంబంధం లేకుండా, తరచుగా మూర్ఛ, నిరాశ, ఆందోళన హైపరాక్టివిటీ డిజార్డర్ వంటి రుగ్మతలను కలిగి ఉంటాయన్నారు. పెరుగుతున్న టెక్నాలజీతో అనేక మందులు సైతం వచ్చాయని వెల్లడించారు. కార్యక్రమంలో డాక్టర్ రాజన్‌శుక్లా, రోహిత్ , జననిచారి, మరినా, కిరణ్, యూనిసెఫ్ సీఎఫ్ఓ జెలలేమా, ఫెర్నాండేజ్ దవాఖాన ప్రతినిధి తేజో ప్రతాఫ్, దేదీప్యా, అంకురా ఆసుపత్రి సుగుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

కిరాణా దుకాణం ముసుగులో గంజాయి విక్రయం

మహిళ అరెస్టు, గంజాయి స్వాధీనం

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 1: నానక్‌రాంగూడ గంజాయి వ్యాపారానికి కేంద్రంగా మారింది. చిన్న చిన్న కిరాణా దుకాణాలు, టీ స్టాళ్ల ముసుగులో గంజాయి విక్రయాలు చేపడుతున్నారు. నానక్‌రాంగూడలో కొన్ని కుటుంబాలు మొత్తం గంజాయి వ్యాపారంలోనే తలమునకలై ఉండటం ఈ ప్రాంతంలో గంజాయి వ్యాపారం ఏ స్థాయిలో కొనసాగుతుందో అర్థమవుతోంది. ఇటీవల వరుసగా నానక్‌రాంగూడలో గంజాయి విక్రేతలు పట్టుబడుతున్నారు. తాజాగా, కిరాణా దుకాణం ముసుగులో గంజాయి విక్రయిస్తున్న ఓ మహిళను ఎస్‌వోటీ పోలీసులు అరెస్టు చేశారు. గచ్చిబౌలి పోలీసుల కథనం ప్రకారం.. గచ్చిబౌలి ఐటీ కారిడార్ పరిధిలోని నానక్‌రాంగూడ లోథా బస్తీలో నివాసముండే అనురాధా బాయి (39) స్థానికంగా ఓ కిరాణా దుకాణం నిర్వహిస్తున్నది. సులభంగా డబ్బు సంపాదించేందుకు కిరాణా దుకాణంలో గంజాయి విక్రయించడం ప్రారంభించింది. ధూల్‌పేట నుంచి గంజాయిని కొనుగోలు చేసి తీసుకువచ్చి.. చిన్న చిన్న ప్యాకెట్లుగా తయారు చేసి ఎక్కువ ధరకు స్థానికంగా విద్యార్థులు, ఉద్యోగులు, కూలీలకు విక్రయిస్తున్నది అనురాధా బాయి గంజాయి వ్యాపారంపై సమాచారం అందుకున్న మాదాపూర్ ఎస్‌వోటీ పోలీసులు.. కిరాణా దుకాణంపై దాడి చేశారు. ఈ దాడిలో రూ.20వేల విలువైన 300 గ్రాముల (39 ప్యాకెట్లు) గంజాయి, రూ.1,200 నగదు, ఓ సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు అనురాధా బాయిని అదుపులోకి తీసుకున్న ఎస్‌వోటీ పోలీసులు.. తదుపరి విచారణ నిమిత్తం గచ్చిబౌలి పోలీసులకు అప్పగించారు. గచ్చిబౌలి పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో ప్రముఖ శాస్త్రవేత్త ఐజాక్ న్యూటన్ వర్ధంతి, జీవ శాస్త్రవేత్త విలియం హార్వే జయంతి సందర్భంగా చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ప్రతినిధులు గొడుగు యాదగిరి, జయప్రకాశ్, కేకే.ప్రసాద్, కోమటి రవి, నర్సింగ్‌రావు, శ్రీనివాస్‌రావు, వెంకటేశ్వర్‌రావు, గౌసియా, శారద, లక్ష్మయ్య, శివప్రసాద్, పీబీ.చారి తదితరులు –చర్లపల్లి, ఏప్రిల్ 1

నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటాం..

మల్యాల బుచ్చమ్మ కుటుంబానికి ఆర్థిక సాయాన్ని అందిస్తున్న వెంకటేశ్ ముదిరాజ్

కీసర, ఏప్రిల్ 1: నిరుపేదలకు అండగా ఉండి ఆదుకుంటామని బీఆర్ఎస్ నాయకు డు నాయకపు వెంకటేశ్ ముదిరాజ్ అన్నారు. కీసరకు చెందిన మల్యాల బుచ్చమ్మ అనారోగ్యంతో మృతిచెందింది. సోమవారం వెంకటేశ్ వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి భరోసా కల్పించారు. అనంతరం ఆ కుటుంబానికి రూ.10వేల ఆర్థికసాయం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముత్యాలు, జంగయ్య ముదిరాజ్ పాల్గొన్నారు.

చీర్యాల్‌లో రెడ్డి భవనం ప్రారంభోత్సవం

చీర్యాల్ గ్రామంలో రెడ్డి భవనాన్ని ప్రారంభించిన ఎంపీపీ ఇందిరాలక్ష్మీనారాయణ

కీసర, ఏప్రిల్ 1: రెడ్డీలంతా ఐక్యంగా ఉండి సొంతంగా భవనాన్ని నిర్మించుకోవడం చాలా సంతోషంగా ఉందని ఎంపీపీ మల్లారపు ఇందిరాలక్ష్మీనారాయణ అన్నారు. మండల పరిధి చీర్యాల్ గ్రామంలో రెడ్డి భవనాన్ని ఎంపీపీ ఇందిరాలక్ష్మీనారాయణ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెడ్డీలకు అన్ని రకాలుగా ఈ భవనం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ధర్మేందర్, మాజీ ఉప సర్పంచ్ తిరుమల రెడ్డి, రెడ్డి సంఘం నేతలు కృష్ణారెడ్డి, పాపిరెడ్డి, ధర్మేందర్‌రెడ్డి, మల్లారెడ్డి, రాంరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

అలియాబాద్ చౌరస్తాలో చలివేంద్రం ప్రారంభం



అలియాబాద్ చౌరస్తా వద్ద శ్రీరామ ఆటో యూనియన్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని దాత హర్ష అనుసంధాన కేంద్రం ఆచార్య నీరజ, కుమారులు తత్తదర్శి, బ్రహ్మదర్శి, ఆస్మాన్‌లతో పాటు అలియాబాద్ మాజీ సర్పంచ్, మాజీ రైతుబంధు మండల అధ్యక్షుడు కంటం కృష్ణారెడ్డి, వార్డు సభ్యులు కంనకల లింగం, ఆటో యూనియన్ నాయకులు సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. – శామీర్‌పేట, ఏప్రిల్ 1

ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి

చర్లపల్లి, ఏప్రిల్ 1 : చర్లపల్లి డివిజన్ పరిధి లో తాగునీ టి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని చక్రీపురం రెడ్డి కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ భూగర్భ జలాలను కాపాడుకోవాల్సిన బాధ్య త ప్రతి ఒక్కరిపై ఉందని, ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాల్లో ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలని ఆమె సూచించారు. త్వరలో ప్రభుత్వ ఆదేశాల మేరకు జోనల్ కమిషనర్ ఆధ్వర్యంలో ఇంకుడు గుంతలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం చేపట్టడంతో పాటు ఇంకుడు గుంతల నిర్మాణం పనులు చేపట్టనున్నామన్నారు. డివిజన్ తాగునీట సమస్యలు, నీటిసరఫరాలో హెచ్చు తగ్గుల సమస్యలను పరిష్కరించడంతో పాటు డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో ఉన్న బోర్లను గుర్తించి మరమ్మతు పనులు చేపట్టనున్నామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

యువతి అదృశ్యం



దీపిక(ఫైల్)

మేడ్చల్, ఏప్రిల్ 1: యువతి అదృశ్యమైన ఘటనకు మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... మేడ్చల్ పట్టణంలోని హౌజింగ్ బోర్డు కాలనీలో నివాసం ఉండే నవనీత, కృష్ణ దంపతుల కూతురు దీపిక(18) మండల పరిధిలోని పూడూరు గ్రామంలో ఉన్న ఓ కంపెనీలో పనిచేస్తున్నది. ఆమె గలనెల31న విధలకు వెళ్లి రాత్రి వరకు ఇంటికి తిరిగి లేదు. దీంతో కుటుంబ సభ్యులు కంపెనీకి వెళ్లి వాకబు చేస్తే విధులకు హాజరుకాలేదని తెలిసింది. ఇరుగు పొరుగు వారిని, స్నేహితులు, బంధువులను విచారించినా ఆచూకీ లభించలేదు. దీంతో సోమవారం మేడ్చల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్సై మురళీధర్ తెలిపారు.

జవహర్‌నగర్‌లో... నీటి కష్టాలు రానివ్వం

కమిషనర్ తాజ్‌మోహన్‌రెడ్డి

జవహర్‌నగర్, ఏప్రిల్ 1: జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో నీటి కష్టాలు రానివ్వమని, ప్రజలు నీటిని వృథా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ తాజ్‌మోహన్‌రెడ్డి హెచ్చరించారు. కార్పొరేషన్‌లోని పలు కాలనీలలో కమిషనర్ సోమవారం పర్యటించి నీటి ఎద్దడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ తాజ్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని, తాగునీటి సమస్య తీవ్రంగా ఉంటే ప్రత్యామ్నాయ ఏర్పాటు చేస్తున్నామన్నారు. రోడ్లపై నీరు కనిపించిందంటే జరిమానా విధిస్తామని తెలిపారు. అనంతరం నీటి సమస్యలు వచ్చినప్పుడు వెంటనే పరిష్కరించాలని సైట్ ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధుల్లో అలసత్వం వద్దు

ఎన్నికల విధుల్లో బీఎల్‌వోలు అలసత్వం ప్రదర్శించరాదని.. కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ తాజ్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన బీఎల్‌వోలకు వృద్ధులకు, దివ్యాంగులకు పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగంపై ఆయన సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేయలేని దివ్యాంగులు, వృద్ధులు ముందస్తుగానే ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. బీఎల్‌వోలు దివ్యాంగులు, వృద్ధులకు అవగాహన కల్పించి ఓటింగ్ శాతాన్ని పెంచాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, బీఆఎల్‌వోలు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో మహిళలు రాణించాలి

ముగిసిన అంతర్జాతీయ మహిళా వేడుకల్లో వక్తలు

వివిధ రంగాల్లో రాణించిన మహిళలకు జ్ఞాపికలు అందజేసి సన్మానిస్తున్న పాఠశాల చైర్మన్ శ్రీనివాసరావు

మారేడ్‌పల్లి, ఏప్రిల్ 1: వెస్ట్ మారేడ్‌పల్లి గీతాంజలి స్కూల్ ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల ముగింపు కార్యక్రమం సికింద్రాబాద్ హరిహర కళాభవన్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి వివిధ రంగాల్లో ప్రముఖులైన మహిళలను ఘనంగా సత్కరించారు. పాఠశాల ఆధ్వర్యంలో నెల రోజుల పాటు జరిగిన మహిళా వేడుకలు సోమవారంతో ముగి శాయి. ఈ ముగింపు వేడుకలకు నిజాంపేట మేయర్ నీలా గోపాల్‌రెడ్డి, సోషల్ యాక్టివిస్ ఇందుకూరి నిర్మలాదేవి, అలీప్ ఫౌండర్ ప్రెసిడెంట్ రమాదేవి, కార్పొరేటర్ కొంతం దీపిక, సర్వశిక్ష అభియాన్ మానిటరింగ్ హెడ్ డాక్టర్ కె. బాలకుమారి, ప్రముఖ ల్యాప్రోస్కోపిక్, కొలరెక్టర్ సర్జన్ డాక్టర్ శాంతి వర్ధని, క్లినికల్ సైకాలజిస్ట్ మాధవి, సోషల్ యాక్టివిస్ట్ మంజులత, కూచిపూడి నృత్య కళాకారిణి మృణాలిని తదితరులను సత్కరించి వారు సాధించిన విజయాలు, వాటిని చేరుకోవడంలో పడిన కష్టాలను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యవస్థాపక చైర్మన్ శ్రీనివాసరావు, అకాడమిక్ డైరెక్టర్ వేదకుమారిలు మాట్లాడుతూ...వివిధ రంగా ల్లో మహిళలు సాధించిన విజయాలను విద్యార్థులకు తెలియజేసేలా నెల రోజుల పాటు ప్రతి రోజూ ఓ ప్రముఖ మహిళ చేత విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

ఇబ్బందులు లేకుండా.. వ్యాపారాలు చేసుకోవాలి

మోండా మార్కెట్ ,పాలికా బజార్ చౌరస్తాలో చిరు వ్యాపారులకు సూచించిన ఎమ్మెల్యే తలసాని

మోండా మార్కెట్ లోని పాలికాబజార్ చౌరస్తాలో ట్రాఫిక్ పోలీసు అధికారులు, చిరు వ్యాపారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

మారేడ్‌పల్లి, ఏప్రిల్ 1: సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో...నిర్దేశించిన స్థలాల్లో మాత్రమే చిరు వ్యాపారులు తమ తమ వ్యాపారాలు నిర్వహించుకోవాలని, రోడ్ల పైకి వచ్చి పాదచారులు, వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా చిరు వ్యాపారులే చూసుకోవాలని మాజీ మంత్రి, ప్రస్తుత సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఫుట్‌పాత్ వ్యాపారుల , ట్రాఫిక్ సమస్యల పరిష్కారం కోసం మోండా మార్కెట్ డివిజన్ లోని పాలికాబజార్‌లో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సోమవారం ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసు అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఆయన స్థానిక చిరు వ్యాపారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లోని పాలికా బజార్, బండిమెట్, మోండా మార్కెట్, ఓల్డ్ జైన్ ఖానా తదితర ప్రాంతాల్లో 40 నుంచి 50 ఏండ్ల నుంచి అనేక మంది పేదలు వివిధ రకాల వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని చెప్పారు. చిరు వ్యాపారాలు నిర్వహించే వ్యాపారులకు కేటాయించిన స్థలాల్లో మాత్రమే వ్యాపారాలు నిర్వహించుకోవాలని, రోడ్లు, ఫుట్‌పాత్‌లను ఆక్రమించుకొని వ్యాపారాలు చేస్తే పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకుంటారని చెప్పారు. వ్యాపారులందరూ ఇటు పోలీసులకు, అటు ప్రజలకు, వాహనాదారులకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కార్పొరేటర్లు ఆకుల రూప, ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు, సీఐ ఉపశంకర్, మార్కెట్ సీఐ రాఘవేందర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆకుల హరికృష్ణ, నాగులు, రాములు, శ్రీనివాస్‌గౌడ్, మహేష్ యాదవ్, అమర్, కిశోర్ పాల్గొన్నారు.

6న 'గద్దర్ పాటపై తూటా' సభ

ఖైరతాబాద్, ఏప్రిల్ 1: ప్రజాగాయకుడు, దివంగత గద్దర్‌పై కాల్పుల ఘటన జరిగి 27 ఏండ్లు గడిచిన సందర్భంగా గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 6న బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్యవిజ్ఞాన కేంద్రంలో సాయంత్రం 6 నుంచి పాటపై తూటా పేరుతో సభ నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ నిర్వాహకుడు, గద్దర్ తనయుడు సూర్యకిరణ్ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, ఫౌండేషన్ సభ్యులు డాక్టర్ సంగంరెడ్డి పృథ్వీరాజ్‌యాదవ్, డాక్టర్ జిలుకర శ్రీనివాస్‌తో కలిసి కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వానపత్రికను ఆవిష్కరించారు. సూర్యకిరణ్ మాట్లాడుతూ.. ఈ సభలో ముఖ్య అతిథులుగా జస్టిస్ సుదర్శన్‌రెడ్డి, ప్రొఫెసర్ కంచె ఐలయ్య, జస్టిస్ చంద్రకుమార్, రాజకీయ విశ్లేషకులు డాక్టర్ పరకాల ప్రభాకర్, ఆంధ్రజ్యోతి ఎడిటర్ డాక్టర్ కె.శ్రీనివాస్, సీనియర్ అంబేద్కరిస్ట్ జేబీ రాజు, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, ప్రజా గాయకురాలు విమలక్క, ప్రజాకవి జయరాజు, ఎంవీ ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్.వెంకట్‌రెడ్డితో పాటు గద్దర్ అభిమాన సంఘం నాయకులు సీఎల్ యాదగిరి, తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు డి.కొండారెడ్డి, సీపీఎం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హాజరుకానున్నట్లు తెలిపారు.

IN THE COURT OF THE HON'BL M.V.A.C.T cum DISTRICT JUDGE: MEDCHAL MALKAJIGIR DISTRICT:: AT MALKAJGIRI
O.P. NO. 127 OF 2022

Between:
Smt. Pillalamari Kavitha ...Petitioner
And
Sri. N. Bhanu Prakash & others ...Respondent No. 1

To
Respondent No. 1,
Sri NAKKA Bhanu Prakash S/o. Nakka Swamy, Aged 26 years, Occ: Driver R/o. H.No. 12-8-357/A, Alugadda Bavi, Mettuguda, Secunderabad-500 017, T.S.
Please take notice that the Petitioner has filed the above O.P., for claiming compensation against the **Respondent No.1** & others before this Hon'ble Court for the multiple injuries in the road accident and the same is posted for your appearance and objections, if any. Hence you are hereby required to appear before this Hon'ble Court on **15-04-2024 at 10.30 A.M.,** either in person or through an advocate, duly instructed by you, failing which the matter will be decided on merits by setting you exparte.
// By order of the Court //
Sd/- B SRINNIVAS B.Com., L.L.B. Advocate
H.No.2-3-197, Road No.2, Adarshnagar Colony, Nagole, Hyderabad-68. Cell: 9849611805